నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



గజ్వేల్‌లో హెలిప్యాడ్ ప్రదేశాన్ని సందర్శించి సూచనలు చేస్తున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఖాయమైంది



**అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే జీవో తెస్తా: పల్లా**



చేర్యాలలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

7

- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి
- కష్టగట్టి... జట్టుకడుతున్న ప్రతిపక్షాలు
- కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలి
- జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాలలో పల్లా విస్తృత ప్రచారం
- బతుకమ్మలు, బోనాలతో మహిళల స్వాగతం

## కేసీఆర్ నాయకత్వం

**అభివృద్ధిలో నాలుగు దశాబ్దాల ముందు నిలిపిన సీఎం**

# గజ్వేల్‌కు గౌరవం

**అనుకున్న దానికన్నా గజ్వేల్‌లో ఎక్కువ అభివృద్ధి**

- కార్యకర్తలే.. మాబలం..బలగం
- నేడు గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు
- 28నచివరి బహిరంగ సభ గజ్వేల్‌లోనే నిర్వహిస్తాం..
- సీఎంకు లక్షకు పైగా మెజార్టీ ఖాయం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- గజ్వేల్‌లో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

8

'గజ్వేల్‌లో కేసీఆర్ ఉంటేనే గౌరవం... మా ముఖ్యమంత్రి... మా గజ్వేల్ అని చెప్పుకునే అవకాశం లభిస్తుంది' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్‌లో గురువారం సీఎం కేసీఆర్ నామినేషన్ వేయనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం హెలిప్యాడ్ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మా బలం.. బలగం కార్యకర్తలేనని గుర్తుచేశారు. గజ్వేల్‌లో అనుకున్న దానికన్నా ఎక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. నాటి గతుకుల గజ్వేల్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు బతుకుల గజ్వేల్‌గా మార్చారన్నారు. విద్యాలయాలు, రిజర్వాయర్లకు నిలయంగా నియోజకవర్గం మారినట్లు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. గజ్వేల్‌ను నాలుగు దశాబ్దాలు ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు.

*– గజ్వేల్, నవంబర్ 8*

హుస్నాబాద్ గులాబీమయమైంది. బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ బుధవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఉదయం తన స్వగ్రామంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, హుస్నాబాద్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఏడు మండలాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. డప్పుచప్పుళ్లు, మహిళల నృత్యాలు, జై తెలంగాణ, జై కేసీఆర్, జై సతీశన్న నినాదాలతో హుస్నాబాద్ పట్టణం మార్మోగింది. అనంతరం ఐవోసీ భవనంలోని ఆర్వో కార్యాలయంలో ఎమ్మెల్యే తన నామినేషన్ దాఖలు చేయగా పండుగ వాతావరణం కనిపించింది. – హుస్నాబాద్, నవంబర్ 8




- నామినేషన్ వేయడానికి వస్తున్న సీఎం కేసీఆర్‌కు ముందుగానే మద్దతు పలికిన బీఆర్ఎస్ శ్రేణులు
- భారీ బైక్‌ర్యాలీలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు

## కారు..జోరు

**గజ్వేల్‌లో గుబాళించిన గులాబీ దండు**

6



గజ్వేల్‌లో బైక్‌ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

# హుస్నాబాద్ గులాబీమయం

- నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు
- జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు

**అట్టహాసంగా నామినేషన్ వేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్**

- హాజరైన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ, రోడ్‌షో**

3



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నామినేషన్ సందర్భంగా గులాబీమయమైన హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా

## కోనాయిపల్లి వెంకన్న దీవెనలు

- కోనాయిపల్లి సన్నిధిలో మెదక్ ఎంపీ సతీమణి మంజులత
- వేంకటేశ్వరస్వామి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు
- తన భర్త త్వరగా కోలుకోవాలని మొక్కులు
- నేడు నామినేషన్ వేయనున్న దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



విపుల IV

కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేసిన దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత